క్లుప్తంగా

ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ



లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పట్టణంలో బుధవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం విజయవంతమైంది. పట్టణంలోని పాతబస్టాండ్ 11వ సచివాలయం వద్ద, వినాయక సర్కిల్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు హాజరయ్యారు. ప్రధాన మంత్రి మోదీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు అంబోజీరావు, వార్డు కౌన్సిలర్లు శారదాదేవి, శ్రీలక్ష్మీ, మంజునాథ, సంజీవప్ప, షబ్బీర్, పొరాళ్ల గోవిందరాజులు, ప్రతాప్, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, బ్యూలా, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, శ్రీరామిరెడ్డి, నిజాముద్దీన్, కృష్ణమూర్తి, బషీర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథం అలవర్చుకోండి

కుందుర్పి: సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, ఎంఈఓ తిప్పేస్వామి, డిప్యూటీ తహసీల్దార్ కుళ్లాయప్ప సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో సక్ష్యం దివ్యాంగుల సేవా సంస్థ, ఎస్‌వీజీ బోర్‌వెల్స్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పుష్పగిరి కంటి ఆస్పత్రి కడప వైద్యులు పాల్గొని 65 మందికి వైద్య పరీక్షలు చేశారు. 30 మందిని కంటి ఆపరేషన్లకు తరలించినట్లు వికలాంగుల సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమం సక్ష్యం ప్రతినిధులు వెంకటేష్,మరిస్వామి,ఎస్వీజీ బోర్‌వెల్స్ అధినేత లక్ష్మణమూర్తి, గరుడ న్యూస్ సీఈఓ గురుప్రసాద్, నరేంద్రనాయుడు తదితరులు సహకారం అందించారు.

ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

కణేకల్లు: మండలంలోని కణేకల్లు క్రాస్, కణేకల్లులో ఉన్న ఎరువుల దుకాణాలను కళ్యాణదుర్గం ఏడీఏ ఎస్పీ యల్లప్ప, కణేకల్లు ఏఓ శ్రవణ్‌కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కణేకల్లుక్రాస్‌లోని కోరమాండల్, కిసాన్ అగ్రి క్లినిక్ ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. కణేకల్లులోని ఆదర్శభారతి రైతుసేవా సహకార సంఘం ఫర్టిలైజర్, పీఏసీఎస్ ఫర్టిలైజర్ షాపుతో పాటు పలుదుకాణాలను అధికారులు తనిఖీ చేశారు. వివిధ షాపుల్లో అనుమతులు (ఫాం ఓ) లేకుండా విక్రయిస్తున్న రూ.3.10 లక్షల విలువ చేసే ఎరువులను విక్రయించొద్దని ఆదేశించారు. అనుమతులు తీసుకొన్న తర్వాతే విక్రయించాలన్నారు. రైతులతో బయోమెట్రిక్ తీసుకొని ఎరువులు ఇవ్వాలని, విక్రయాల వివరాలు ఆన్‌లైన్‌లో తప్పని సరిగా అప్‌లోడ్ చేయాలని వారు ఆదేశించారు.

దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి



మాట్లాడుతున్న హరిగోపాల్

రాయదుర్గంటౌన్: గుమ్మఘట్ట మండలం బేలోడు గ్రామానికి చెందిన దళిత నాయకుడు బేలోడు రామాంజనేయులు, అతని కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు హరిగోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు పెన్నప్ప, వన్నూరుస్వామి, గోవిందు తదితరులున్నారు.

దళితులపై దాడులు రాక్షస క్రీడ

గుమ్మఘట్ట: అమాయకులైన దళితులపై దాడులు చేయడం రాక్షస క్రీడ అని ఎస్సీ ఎస్టీ మైనార్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు శివకుమార్ విమర్శించారు. బేలోడు గ్రామంలో గత శనివారం రామాంజినేయుల కుటుంబసభ్యులపై అగ్రవర్ణాల వారు దాడులు చేయడాన్ని బుధవారం ఖండించారు. దళితులపై తరుచూ దాడులు చేస్తూ రాక్షసానందం పొందుతున్నారని దుయ్యబట్టారు. దళితులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేయాలన్నారు.

బల్క్ మిల్క్ సెంటర్లపై దృష్టి సారించండి

• ఎంపీ తలారి రంగయ్య



మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య



హాజరైన వైకేపీ ఉద్యోగులు, యానిమేటర్లు

కళ్యాణదుర్గం: వైఎస్సార్ క్రాంతి పథం (వైకేపీ) మండల, గ్రామ సమాఖ్యలకు సొంత భవనం ఉండేలా చర్యలు తీసుకుంటానని అనంతపురం ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య తెలిపారు. పట్టణంలోని శ్రీసాయికృష్ణ జూనియర్ కళాశాలలో బుధవారం ఐదు మండలాల వైకేపీ ఉద్యోగులు, యానిమేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఆయా మండలాల ఏపీఎం, సీసీలు సమన్వయంతో పని చేయాలన్నారు. మండల సమాఖ్యలకు అవసరమైన కాంపౌండ్ వాల్, మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంపీ ప్రత్యేక నిధులతో నిర్మాణాలు చేపడుతానని స్పష్టం చేశారు. మరోసారి మండల సమాఖ్యల సమావేశాలకు వచ్చేలోగా ఈ నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఆయా మండలాల ఏపీఎం, సీసీలు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా భవనాల నిర్మాణాలకు స్థల పరిశీలన చేసి తనకు నివేదిక అందజేయాలన్నారు. పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు గతంలో ఏర్పాటు చేసిన బల్క్ మిల్క్ సెంటర్లపై దృష్టి సారించాలన్నారు. అన్ని మండలాల్లో ఆయా సెంటర్లలో ఉన్న మెటీరియల్ వివరాలను తనకు తెలియజేయాలన్నారు. సీఎం వైఎస్ జగన్ పాడి పరిశ్రమను ఆదరిస్తున్నారన్నారు. పాల డెయిరీలను ఆదరించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. అదే విధంగా చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి పీఎం విశ్వకర్మ యోజన పథకానికి దరఖాస్తు చేసేలా ఉద్యోగులు చొరవ చూపాలన్నారు. ప్రతి మండలంలో 100 నుంచి 200 దరఖాస్తులు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వైకేపీ ఉద్యోగుల సమస్యలపై యానిమేటర్ల నుంచి ఏపీఎం, సీసీల వరకూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు పలు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వైకేపీ ఏరియా కో–ఆర్డినేటర్ రాధారాణి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, నాయకులు వెంకటేశులు, దొణస్వామి, గోళ్ల సూరి, ఎంఎస్ రాయుడు, డి.తిప్పేస్వామి, టైలర్ శీను, శ్రీకాంత్‌రెడ్డి, రేవన్న, మల్లి, రమేష్, ఇబ్రహీం, బిక్కిహరి, షేక్షావలి, యాసిన్, మండల సమాఖ్య అధ్యక్షురాలు రాధ, ఏపీఎంలు, సీసీలు, యానిమేటర్లు పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు అండగా ఉంటాం

కళ్యాణదుర్గం: బ్రాహ్మణుల సంక్షేమ సంఘానికి అండగా ఉంటామని అనంతపురం ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య తెలిపారు. బుధవారం సాయంత్రం కోటవీధిలోని భవానీ శంకరాలయంలో బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ నిధులతో కళ్యాణదుర్గంలో రూ.8 లక్షల వ్యయంతో స్మశాన వాటిక అభివృద్ధి చేయడంపై బ్రాహ్మణులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగభూషణ, నరేంద్ర, ఎల్ఐసీ మురళి తదితరులు ఎంపీని సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. అనంతరం వేద పండితులు ఎంపీని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, నాయకులు వెంకటేశులు, దొణస్వామి, సూరి, బిక్కిహరి, షేక్షావలి, మల్లి, రాజు, నిజాం, భీమప్ప పాల్గొన్నారు.

రేపు ఉరవకొండలో వైఎస్సార్‌సీపీ సమావేశం

ఉరవకొండ: పట్టణంలోని దేవాంగ కల్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈమేరకు పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 23న ఉరవకొండలో జరిగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనపై చర్చిస్తామని తెలిపారు. ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంఘాలు ప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

దళిత కార్యకర్తలపై దాడి దుర్మార్గం

సెట్టూరు: వైఎస్సార్‌సీపీ దళిత కార్యకర్తలపై టీడీపీ నాయకులు దాడి చేయడం దుర్మార్గమని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు టైలర్ వన్నూరుస్వామి ఖండించారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు విలేకరులతో మాట్లాడారు. గుమ్మఘట్ట మండలం బేలేడులో దళిత నాయకుడు రామాంజినేయులుపై అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు దాడిచేయడం హేయమైన చర్య అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాలుకా అధ్యక్షుడు లక్ష్మణమూర్తి, సెట్టూరు మండల అధ్యక్షుడు మైలారప్ప, ఉపాధ్యక్షుడు గౌరయ్య తదితరులున్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో జగనన్న పాలన



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, సభ్యులు



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ, రాజకీయ, దళిత సంఘాల నేతలు

రాయదుర్గంటౌన్: అంబేడ్కర్ స్ఫూర్తితో సీఎం వైఎస్ జగన్ పాలన కొనసాగిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విజయవాడలో నిర్మించిన 206 అడుగుల అంబేడ్కర్ కాంస్య విగ్రహం, స్మృతి వనం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రాయదుర్గం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం సుందీకరణ గావించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ శిల్ప మాట్లాడుతూ మహోన్నత ఆశయంతో సీఎం వైఎస్ జగన్ విజయవాడ నడిబొడ్డున సామాజిక న్యాయ మహాశిల్పంగా అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదలకు సంక్షేమ పథకాలతో అందుతున్న లబ్ధి సీఎం వైఎస్ జగన్ పారదర్శక పాలనకు నిదర్శనమన్నారు. పేదల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి అన్ని వర్గాల వారు అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ వలిబాషా, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, కౌన్సిలర్లు శారదాదేవి, పద్మజ, కోఆప్షన్ సభ్యులు నజీర్, శ్రీనివాసులు, బ్యూల, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, రామాంజనేయులు, కృష్ణమూర్తి, గోల్డ్ ఇస్మాయిల్, నిజాముద్దీన్, సచివాలయ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుస్తాం

కూడేరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుస్తామని ఎంపీడీఓ నాగభభూషణ రెడ్డి, రాజకీయ, దళిత సంఘాల నేతలు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సామాజిక న్యాయంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం విజయవాడలో జరిగే అంబేడ్కర్ స్మృతివనం ప్రారంభోత్సవంపై ఎంపీడీఓ వివరించారు. అన్ని వర్గాల ప్రజలు విగ్రహావిష్కరణకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రమేష్, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు సంగప్ప, మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రా రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ గంగాధర్, జేసీఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర, దళిత సంఘ నేతలు దేవరాజు, ఎర్రిస్వామి, అంబేడ్కర్, సంజీవరాయుడు, నీలకంఠ, ఏపీఓ తులసి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రఘు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కమ్మూరు సంగప్ప, ఎంపీటీసీ సభ్యుడు రమేష్, సచివాలయ కన్వీనర్ దేవరాజ్ విలేకరులతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ విజయవాడలో ఆవిష్కరించనున్న అంబేడ్కర్ విగ్రహం చరిత్రాత్మకమన్నారు.

ఘనంగా పెద్దమ్మ, కొల్లాపురమ్మ జాతర



యాటకల్లులో పూజలందుకున్న పెద్దమ్మ దేవత



లక్ష్మంపల్లిలో ఎంపీ రంగయ్య, పైలాకు స్వాగతం పలుకుతున్న నాయకులు

సెట్టూరు: మండల పరిధిలోని యాటకల్లులో పెద్దమ్మ జాతర, లక్ష్మంపల్లిలో కొల్లాపురమ్మ జాతరను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. అనంతపురం ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త, తలారి రంగయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పెద్దమ్మ, కొల్లాపురమ్మ దేవతలకు పూజలు చేయించి, మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు లక్ష్మంపల్లికి చేరుకున్న కళ్యాణదుర్గం సమన్వయకర్త, తలారి రంగయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్యకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం యాటకల్లులో మాజీ ఎంపీపీ రామభీమప్ప, సర్పంచ్ ఈరన్న ఇంట్లో విందుకు హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, జెడ్పీటీసీ మంజునాథ, కన్వీనర్ శివన్న యాదవ్, సింగిల్ విండో అధ్యక్షుడు ఎర్రిస్వామి, సర్పంచ్ వన్నూరు స్వామి, నాయకులు తిప్పేస్వామి, ఎంఎస్ రాయుడు, దొణస్వామి, సూరి, నారాయణపురం వెంకటేశులు పాల్గొన్నారు.

తక్షణసాయం అందజేత

సెట్టూరు: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త (గృహసారథి) సిద్దప్పగారి వన్నూరు స్వామి (49) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద రూ.10 వేలను మృతుడి భార్య లలితమ్మకు అందజేశారు. అలాగే ఎంపీ తన సొంత నిధులు రూ.10 వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. అధైర్యపడొద్దు.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంజునాథ, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, నాయకులు పోస్ట్ రామకృష్ణ, దొడ్ల తిప్పేస్వామి, ఎమ్మెఎస్ రాయుడు. టైలర్ వన్నూరు స్వామి, వీరాంజినేయులు. లింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో ఆలయాభివృద్ధి

• మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి



పాలకమండలి సభ్యులను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు

వజ్రకరూరు: జనార్దన వేంకటేశ్వరస్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యులు సమష్టి కృషితో ఆలయాభివృద్ధికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆలయంలో నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణం జరిగింది. కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించగా అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్‌గా కె.వేంకటేశ్వరరెడ్డి, సభ్యులుగా కురాకుల సరోజమ్మ, చింతలాంపల్లి శ్రీరాములు, రాజోల ఓబుళపతి, కురుబ పైబంటి కళావతి, మంగల లక్ష్మిదేవి, రమావత్ దేవమ్మ, ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఆలయ అర్చకుడు నరసింహమూర్తితో దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ కె.రాణి, ఆలయ ఈఓ అంగదాల కృష్ణయ్య ప్రమాణం చేయించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ భక్తుల మనోభావాలను అనుగుణంగా ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరచాలన్నారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అనేక ఆలయాలకు పూర్వవైభవం తీసుకొచ్చారన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేను నూతన పాలక మండలి సభ్యులు ఘనంగా సత్కరించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుశీలారాణి, మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, సర్పంచులు మోనాలిసా, మల్లెల జగదీష్, భూమా కమలమ్మ, ఎంపీటీసీ ఫిరోజ్ భాను, వార్డు సభ్యుడు అచ్చనాల మధుసూదన్, బీసీ సెల్ కార్యదర్శి డిష్‌సురేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవికాంతరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కొట్టె బలరాముడు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ప్యాపిలి కిష్టప్ప, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాజాపీరా , ఎ స్టీ సెల్ అధ్యక్షుడు చంద్రా నాయక్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం

పాలకమండలిలో నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించడం పట్ల నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు గుర్తింపు ఇవ్వలేదని, మొదటిసారి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు



నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన వడ్డేకాలనీ జట్టు

కళ్యాణదుర్గం రూరల్: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. బుధవారం ఆయా మండల కేంద్రాల్లో జరిగిన పోటీల్లో పలు జట్లు నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధించాయి. ఖోఖో బాలల విభాగంలో కొత్తూరు జట్టు, కన్నేపల్లి రోడ్డు సచివాలయం జట్లు ఎంపికయ్యాయి. ఖోఖో బాలికల విభాగంలో ముద్దినాయన పల్లి, దొడగట్ట గ్రామానికి చెందిన జట్లు అర్హత సాధించాయి. కబడ్డీ బాలికల విభాగంలో కళ్యాణదుర్గం వడ్డే కాలనీ జట్టు, హులికల్లు జట్లు ఎంపికయ్యాయి. వాలీబాల్ బాలుర విభాగంలో పట్టణంలోని వడ్డే కాలనీకి చెందిన జట్టు, ఈస్ట్ కోడిపల్లి జట్లు నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొంటాయి. వాలీబాల్ బాలికల విభాగంలో కొత్తూరు, పాలవాయి జట్లు దూసుకెళ్లాయి. ఈనెల 24న నుంచి నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ బాలాజీ, నియోజకవర్గ కో–ఆర్డినేటర్ చల్లా కిరణ్ పాల్గొన్నారు.

సీఅండ్ఐజీ మిషన్ చర్చి ప్రారంభం

కంబదూరు: మండలంలోని రాళ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీఅండ్ఐజీ మిషన్ చర్చి ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. సీఅండ్ఐజీ మిషన్ చర్చిల వైస్ చైర్మన్ రెవరెండ్ ఐజయ్య చేతుల మీదుగా చర్చిని ప్రారంభించారు. అనంతరం క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు జేమ్స్, ప్రభుదాసు, ఆనంద్ రాజు, ఎజ్రా, తాలూకా పాస్టర్ల సంఘం అధ్యక్షుడు చల్లా కిషోర్, వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ జిల్లా కార్యదర్శి రవికుమార్, సంఘం పెద్దలు దినకర్, జాన్ శాస్త్రి, ప్రభుదాసు, ఎస్.పాల్, విజయ్‌కుమార్, జకరయ్య, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సమ్మేళనానికి తరలిరండి

వజ్రకరూరు: ఉరవకొండలో గురువారం జరిగే గిరిజనుల ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలిరావాలని ఎంపీపీ రమావత్‌దేవి, వెంకటాంపల్లిపెద్దతాండా సర్పంచు కొర్రాశివాజీనాయక్ పిలుపునిచ్చారు. బుధవారం వెంకటాంపల్లిపెద్దతాండాలో వారు పర్యటించారు. ఈసందర్భంగా ఇంటింటికీ వెళ్లి గిరిజనుల ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలని కోరారు. ఉరవకొండలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం ఎదురుగా గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందన్నారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థనాయక్, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌కుమార్‌రెడ్డి, ఎస్టీసెల్ కార్యదర్శి శివశంకర్‌నాయక్, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్ హాజరవుతారన్నారు.

ఆలయానికి రూ. లక్ష విరాళం

కణేకల్లు: అయ్యప్పస్వామి ఆలయానికి కణేకల్లుకు చెందిన సరళమ్మ తన కుమారుడు విక్రంసింహారెడ్డి జ్ఞాపకార్థం బుధవారం రూ.1,05,116 విరాళమిచ్చారు. అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ నిర్వాహకులు ప్రకాష్, గోపాల్, తిమ్మాలాపురం, నాగభూషణంకు డబ్బు అందజేశారు. ఆలయంలో భోజనశాల నిర్మాణం కోసం తమ వంతుగా విరాళం అందజేసినట్లు ఆమె తెలిపారు.

ఘనంగా మారెమ్మ జాతర

బొమ్మనహాళ్/బెళుగుప్ప: నరసాపురం గ్రామంలో బుధవారం మారెమ్మ జాతరను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. వందలాది మంది జనం తరలిరావడంతో గ్రామంలో సందడి నెలకొంది. భక్తులు అఖండ జ్యోతి, మారెమ్మ దేవతను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



పూజలందుకున్న మారెమ్మ తల్లి

రేపు కమ్మూరులో 'జగనన్న ఆరోగ్య సురక్ష'


కూడేరు: కమ్మూరులో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి లక్ష్మీనారాయణ బుధవారం తెలిపారు. కమ్మూరు, అరవకూరు పంచాయతీ ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జీపీడీపీపై నేటి నుంచి శిక్షణ

కూడేరు: గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక(జీపీడీపీ)పై గురువారం నుంచి రెండు రోజులు పాటు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నాగభూషణ రెడ్డి బుధవారం తెలిపారు. తొలిరోజు ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, జెడ్పీటీసీ , ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, 19న వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బందికి, ఫీల్డ్ అసిస్టెంట్లు, వైకేపీ సీసీలకు శిక్షణ ఉంటుందన్నారు. పైన తెలిపిన వారంతా కేటాయించిన తేదీల్లో శిక్షణకు హాజరు కావాలని ఆయన కోరారు.

బెళుగుప్ప: మండలంలోని గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళిక తయారీపై గురువారం నుంచి రెండు రోజుల పాటు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈమేరకు ఎంపీడీఓ రామచంద్ర బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

భయపెడుతున్న వీధి కుక్కలు



చిన్నారిని ఆస్పత్రికి తీసుకొచ్చిన రంగచేడువాసి



రాయదుర్గంలో సంచరిస్తున్న కుక్కలు

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పట్టణంతోపాటు పరిసర గ్రామాల్లో శునకాల సంచారం, దాడులతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇటీవల పట్టణంతోపాటు గుమ్మఘట్ట మండలం, రాయదుర్గం మండలాల్లో గ్రామాల్లో వీధికుక్కల సంచారం పెరిగింది. రోజుకు రాయదుర్గం ఏరియా ఆస్పత్రిలో 5 నుంచి 10 కుక్కకాటు కేసులు నమోదవుతున్నాయి. దీన్ని బట్టి కుక్కల బెడద ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. దీంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా పట్టణంలో రాత్రిపూట కుక్కల బెడద అధికంగా ఉందని వివిధ కాలనీవాసులు రాకపోకలు సాగించేందుకు జంకుతున్నారు. రోడ్లపై, ఇళ్ల వద్ద, వీధుల్లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పెద్దలు, పిల్లలు అనే తేడా లేకుండా దాడి చేస్తున్నాయి. ముఖ్యంగా పట్టణంలో ప్రతి వార్డులో 10 నుంచి 15 కుక్కలు తిరుగుతూ కంటిమీద కునుకులేకుండా చేస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల దాడుల నుంచి రక్షించాలని, కుక్కల సంఖ్య పెరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

నేటి నుంచి గ్రామసభలు

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా ఉన్న 15 గ్రామ పంచాయతీలలో గురువారం, శుక్రవారం రెండు రోజుల పాటు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి తెలిపారు. 2024–25 సంవత్సరానికి గ్రామపంచాయతీ అభివృద్ధి పనులపై సర్పంచుల అధ్యక్షతన తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సర్పంచులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు తప్పక పాల్గొని గ్రామ సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేటి నుంచి శిక్షణ తరగతులు

కళ్యాణదుర్గం రూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం, శుక్రవారం రెండు రోజుల పాటు మండల అభివృద్ధిపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ఎంపీడీఓ సాలమాన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని సూచించారు.